## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.31-03-2018.**

# విజయవాడ సిటీ ట్రాఫిక్ పోలీస్ ఆద్వర్యంలో స్పెషల్ డ్రైవ్

గత మూడు రోజుల నుండి విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు విజయవాడ నగరంలోని వివిద కూడళ్ళనందు ట్రాఫిక్ పోలీసు అదికారులు మరియు యమ్.వి.ఐ అధికారుల సహకారంతో స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ది.31.03.2018వ తేది ఉదయం 08.00 గంలల నుండి 11.00 గంటల వరకు మరియు సాయంత్రం 04.30 గంటల నుండి 07.00 గంటల వరకు ట్రాఫిక్ అధికారులు మరియు యమ్.వి.ఐ సిబ్బందితో వాహనదారులపై స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా విజయవాడ నగరంలోని వివిద ప్రాంతాలైన 1) సింగ్ నగర్, 2) విద్యాధరపురం, 3) కానూరు సెంటర్, 4) ఆలిండియా రేడియో స్టేషన్ మరియు 5) సీతమ్మవారి పాదాల సెంటర్ల వద్ద ఉదయం 08.00 గంటల నుండి 11.00 గంటలవరకు మరియు సాయంత్రం 04.30 గంటల నుండి 07.00 గంటల వరకు ట్రాఫిక్ అధికారులు మరియు యమ్.వి.ఐ సిబ్బందితో వాహనదారులపై స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఈ రోజు హెల్మెట్ లేకుండా నడుపుతున్న 850 వాహనాలకు చలానాలను విధించడం జరిగింది. విజయవాడ నగరంలోకి అనుమతిలేకుండా నగరంలోకి ప్రవేసిస్తున్న ఆటోలను, ఓవర్ లోడుతో ప్రయాణం చేస్తున్న ఆటోలకు ఆపి చలానాలను విధించి **70** ఆటోలను సీజ్‌చేయడం జరిగినది. ఈ క్రమంలో వాహనాలను నడుపుతున్నవారు వాహనానికి సరియైన రికార్డు లేనివారికి, డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి మరియు హెల్మెట్‌ను ధరించని వారికి ఎమ్.వి.యాక్ట్ ప్రకారం ఫైన్‌ను వేయడం జరిగింది. అదేవిదంగా రెండవ సారికూడా హెల్మెట్ లేకుండా మరియు వాహనానికి సరియైన రికార్డులేకుండా డ్రైవ్ చేస్తు పట్టుబడితే వారి వాహనాలను సీజ్‌చేయబడుతాయని వారికి తెలియచేయడమైనది.

ఇదేవిదంగా గత రెండు రోజుల నుండి అనగా ది.29.03.2018వ తేదిన హెల్మెట్ లేకుండా నడుపుతున్న 725 వాహనాలకు చలానాలను విధించడం మరియు ఆటోలు రికార్డు సరిగా లేని మరియు ఓవర్ లోడుతో ప్రయాణం చేస్తున మొత్తం.217 ఆటోలకు చలానాలను విధించి మరియు 18 ఆటోలను సీజ్ చేయడం జరిగినది. ది.30.03.2018వ తేది హెల్మెట్ లేకుండా నడుపుతున్న 950 వాహనాలకు చలానాలను విధించడం మరియు ఆటోలు రికార్డు సరిగా లేని మరియు ఓవర్ లోడుతో ప్రయాణం చేస్తున్న మొత్తం.390 వాహనాలకు చలానాలను విధించడం మరియు 106 ఆటోలను సీజ్ చేయడం జరిగినది.

ఇందులో భాగంగా హెల్మెట్ లేకుండా వాహనాలను నడుపుతున్న వారిని ఆపి హెల్మెట్ ధరించాలి అని హెల్మెట్ యొక్క ఆవశ్యకతను తెలియజేసినారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు హెల్మెట్‌ను ధరించుట వలన తమ ప్రాణాలు రక్షించు కోవచ్చునని మరియు రోడ్ నింబందనలను పాటించి తమ గమ్య స్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చని తెలియజేశారు.

విజయవాడ సిటీలో ప్రతి రోజు ఏదో ఒక ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహించబడతాయని తెలిపారు. వాహన తనిఖీ సమయంలో, పోలీసులు వాహనాలు ఆపినప్పుడు, వాహనాలు ఆపకుండా, ఓవర్ స్పీడుతో డ్రైవ్ చేసి, అక్కడినుండి తపించుకొనే ప్రయత్నంలో ప్రమాదాలకి గురువుతారని, వారి ప్రాణాలకే కాకుండా ప్రక్కవారి ప్రాణాలకి కూడా హని జరుగుతుందని, ప్రజలు పోలీసు వారికి వాహన తనిఖీ సమయంలో సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ట్రాఫిక్ డి.సి.పి శ్రీ టి.రామప్రసాద రావు గారు, డి.టి.సి శ్రీ మీరా ప్రసాద్ గారు, ట్రాఫిక్-1 ఏ.సి.పి శ్రీ మురళీ కృష్ణ గారు, ట్రాఫిక్-2 ఏ.సి.పి శ్రీ డి.శ్రావణ్ కుమార్ గారు, ట్రాఫిక్-3 ఏ.సి.పి శ్రీ రమేష్ గారు, మరియు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, యమ్.వి.ఐ సిబ్బంది పాల్గొన్నారు.

-- xx --